క్లుప్తంగా

వసతి గృహాలను నిర్మించాలి

డిచ్‌పల్లి: మండల కేంద్రంలో బాల, బాలికల కళాశాల వసతి గృహాలు నిర్మించాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. డిచ్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పీడీఎస్‌యూ మండల అధ్యక్షుడు శివ మాట్లాడారు. మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉందన్నారు. అయితే బాల, బాలికల వసతి గృహాలు లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి స్పందించి ప్రభుత్వ వసతి గృహాలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న మెస్ బకాయిలు, స్కాలర్‌షిప్‌ను మంజూరు చేయాలన్నారు. నాయకులు రాజేష్, శివ, రణదీర్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

25న 'నా పోలింగ్- నా బాధ్యత'

ఖలీల్‌వాడి: రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఈనెల 25న హైదరాబాద్‌లో 'నా పోలింగ్ నా బాధ్యత' అనే కార్యక్రమం నిర్వహిస్తోందని, జిల్లాలోని బూత్ లెవెల్ ఏజెంట్‌లు తప్పక పాల్గొనాలని డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హాజరవుతున్నారన్నారు. మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సమావేశం కొనసాగుతుందన్నారు. బూత్ ఏజెంట్ల వివరాలను మండల పార్టీ అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ భవన్‌కు పంపాలని తెలిపారు.

నూతన విద్యా విధానాన్ని వ్యతిరేకించాలి



నిజామాబాద్‌అర్బన్: కేంద్ర ప్రభుత్వం కుట్ర పూరితంగా నూతన విద్యా విధానం తీసుకొచ్చిందని, దీనిని విద్యార్థులు వ్యతిరేకిస్తూ, ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. ఈమేరకు నగరంలోని రైల్వేస్టేషన్ వద్ద వారు సంతకాల సేకరణ చేపట్టారు. విద్యార్థులను మోసం చేసే ఈ చర్యలకు కేంద్ర ప్రభుత్వం స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు భానోత్ రఘురాం, సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్, ఓమయ్య, హనుమాండ్లు, నూర్జహాన్, శివకుమార్ పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

నిజామాబాద్ సిటీ: ఉపాధ్యాయుల, ఉద్యోగుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని తెరవే(తెలంగాణ రచయితల వేదిక) జిల్లా అధ్యక్షుడు ప్రేమ్‌లాల్ డిమాండ్ చేశారు. వినాయక్‌నగర్‌లోని తెరవే కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంవత్సర కాలంగా వేతనాలు రాక ఉపాధ్యాయులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ వేతనాలు విడుదల చేయాలన్నారు. కార్యదర్శి వేముల శేఖర్, ప్రకాష్‌లు పాల్గొన్నారు.

గణితంపై ఆసక్తి చూపాలి



నిజామాబాద్‌అర్బన్: ప్రతి విద్యార్థి గణిత శాస్త్రంపై ఆసక్తి పెంచుకోవాలని, దీంతో అన్ని విషయాలపై పట్టు సాధించవచ్చని మేయర్ నీతూకిరణ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని హరిచరణ్ మార్వాడి పాఠశాలలో మంగళవారం తెలంగాణ గణితఫోరం జిల్లాశాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి గణిత ప్రతిభా పరీక్ష పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి మేయర్ నీతూ కిరణ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి, గణిత ప్రతిభా పరీక్ష పత్రాలను విడుదల చేశారు. మేయర్ మాట్లాడుతూ.. అన్నీ సబ్జెక్ట్‌లలో కన్న గణితం చాలా ముఖ్యమైన సబ్జెక్ట్ అని, మానవ జీవితంలో గణితం ముఖ్యభాగమని అన్నారు. జిల్లా అధ్యక్షుడు కాంతారావు, ప్రధాన కార్యదర్శి కృష్ణ, గౌరవ అధ్యక్షుడు చంద్రశేఖర్, కార్యదర్శులు గోపాలకృష్ణ మైకేల్, హెచ్ఎం గంగాధర్, నారాయణ, సురేష్ కిషోర్ కుమార్, శ్రీనివాస్, పరమేశ్వర్, సతీష్, రాధ, శైలజ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా

డిచ్‌పల్లి: బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింత శ్రీనివాస్‌రెడ్డి తన పదవికి, పార్టీ క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు, జిల్లా అధ్యక్షుడు జీవన్‌రెడ్డికి, రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు లేఖ పంపించినట్లు తెలిపారు. వ్యక్తిగత కారణాలతో పార్టీ పదవికి, సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

నేతాజీ జీవితం ఆదర్శనీయం



తెయూ క్యాంపస్‌లో ఏబీవీపీ ఆధ్వర్యంలో..



అమృతాపూర్ గ్రామంలో..



డిచ్‌పల్లి ఖిల్లా గ్రామంలో నేతాజీ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న జీపీ పాలకవర్గ సభ్యులు



నగరంలోని టీడీపీ కార్యాలయంలో..



ఎస్ఎస్ఆర్ కళాశాలలో..



సిరికొండ మండల కేంద్రంలో..

సాక్షి నెట్‌వర్క్, నిజామాబాద్: స్వాతంత్ర్య సమర యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితం ఆదర్శనీయమని వక్తలు పేర్కొన్నారు. నిజామాబాద్ రూరల్, అర్బన్ నియోజకవర్గాల్లో మంగళవారం నేతాజీ జయంతి వేడుకలను విద్యార్థి, ప్రజాసంఘాల సభ్యులు, రాజకీయ పార్టీల నేతలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ యూనివర్సిటీలో నేతాజీ చిత్రపటానికి ఏబీవీపీ, పీడీఎస్‌యూ కమిటీ నాయకులు వేర్వేరుగా పూలమాలలు వేసి, నివాళ్లు అర్పించారు. ధర్పల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సారిక హనుమంతురెడ్డి సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సుభాష్‌నగర్‌లో కో-ఆపరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్ చామకూర ప్రభాకర్‌రెడ్డి నేతాజీ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. నగరంలోని గిరిరాజ్, ఎస్ఎస్ఆర్ కళాశాలలో ఏబీవీపీ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమాలు నిర్వహించారు.నగరంలోని సరస్వతినగర్ శబ్దతరంగిణి సంస్థ కార్యాలయంలో సంస్థ అధ్యక్షుడు సేర్ల దయానంద్ నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. నేతాజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు దేశభక్తితో మెలగాలని పిలుపునిచ్చారు. సుభాష్ చంద్రబోస్ పోరాట పటిమకు నిదర్శనంగా ఆయన జన్మదినాన్ని పరాక్రమ్ దివస్‌గా జరుపుకుంటున్నామన్నారు. వేడుకల్లో ఏబీవీపీ, పీడీఎస్‌యూ, సీపీఐ, టీడీపీ సహా వివిధ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



శబ్దతరంగిణి సంస్థ ఆధ్వర్యంలో..



ధర్పల్లి మండల కేంద్రంలో..



ఇందల్వాయి మండల కేంద్రంలో..



నగరంలోని సొసైటీ ఆధ్వర్యంలో..

విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని కేంద్రీయ విద్యాలయంలో మంగళవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి- పరాక్రమ్ దివస్‌లో భాగంగా విద్యార్థులకు పరీక్షా పే చర్చా 2024పై ఇంటర్ స్కూల్ చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని వివిధ పాఠశాలలకు చెందిన 9-12వ తరగతి విద్యార్థులు సుమారు వంద మందికి పైగా పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థులకు చిత్రలేఖన సామాగ్రి పంపిణీ చేశారు. విజేతలుగా సుమిష (మొదటి స్థానం), పర్ణిక (రెండవస్థానం), ఇందు (మూడవ స్థానం), మనోజ్ (నాల్గవ స్థానం), మధుప్రియ (ఐదవ స్థానం) విజేతలుగా నిలిచారు. వారికి ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు ప్రశంసాపత్రం, ఎగ్జామ్ వారియర్స్ పుస్తకాలు ప్రదానం చేసి, అభినందించారు.

సమాచారం

● **నేడు నగరంలో విద్యుత్ కోతలు**

నిజామాబాద్‌నాగారం: నగరంలోని పాములబస్తి, పాలిటెక్నిక్, బ్యాంక్ కాలనీ, కంఠేశ్వర్ మీసేవ ఏరియాలలో ఉదయం 8గంటల నుంచి 10.30గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏడీఈ టౌన్-2 తోట రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. సుభాష్‌నగర్ సబ్‌స్టేషన్ పరిధిలో 11 కెవి ఫీడర్ మరమ్మతులు నిర్వహిస్తుండటంతో కరెంట్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

పేదింటి ఆడబిడ్డకు వరం కల్యాణలక్ష్మి

● నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



నగరంలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే

సుభాష్‌నగర్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డకు వరం లాంటిదని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. నగరంలోని అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన 69 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు రూ.లక్షతోపాటు తులం బంగారం అందజేస్తే, లబ్ధిదారులకు మరింత ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్‌లీడర్ స్రవంతిరెడ్డి, డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ న్యాలం రాజు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ల లక్ష్మీనారాయణ, కార్పొరేటర్లు, నాయకులు పంచరెడ్డి ప్రవళిక, మమతా ప్రభాకర్, సుధీర్, వినోద్, మాస్టర్ శంకర్, వెల్డింగ్ నారాయణ, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ..

సుభాష్‌నగర్: నిజామాబాదు జిల్లా పురిగిరి క్షత్రియ పెరిక సంఘం 2024 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను మంగళవారం అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ఆవిష్కరించారు. అనంతరం సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని జిల్లా అధ్యక్షుడు బోడకుంటి సుధాకర్ ఎమ్మెల్యేను కోరారు. సంఘ ప్రతినిధులు బుద్దె రాజేశ్వర్, శంకర్, సుదర్శన్, పోశెట్టి, రామచంద్రం, తులసి, రాజన్న, వేణు, గంగాధర్, రంజిత్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులు



షబ్బీర్‌అలీని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు



ట్రెసా ఆధ్వర్యంలో..

ఖలీల్‌వాడి: నగరంలోని 15వ వార్డు బీఆర్ఎస్ నాయకులు షేక్ అప్సర్, షేక్ ఖాజామయుద్దీన్, షేక్ ఇమామ్, రసూల్ ఖాన్, సద్దాంఖాన్, సల్మాన్‌ఖాన్‌లు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పార్టీ కండువా వేసి, కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ మైనార్టీ కార్యదర్శి జాఫర్, పార్టీ నాయకులు ఉన్నారు.

షబ్బీర్ అలీకి సన్మానం

ఖలీల్‌వాడి/సుభాష్‌నగర్: రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ శాఖల సలహాదారుడిగా షబ్బీర్ అలీ ఎంపికకావడంతో రెవెన్యూ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రమన్‌రెడ్డి, అసోసియేషన్ సభ్యులు హైదరాబాద్‌లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి, సన్మానించారు. అలాగే జిల్లా కాంగ్రెస్ నేతలు షబ్బీర్ అలీని కలిసి, సన్మానించారు. అసోసియేషన్ ప్రతినిధులు సతీష్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, భూపతి ప్రభు, శ్రీకాంత్, కాంగ్రెస్ ప్రతినిధులు తాహెర్‌బిన్ హందాన్, జాఫర్‌హుస్సేన్ తదితరులు ఉన్నారు.

సంక్షిప్తం

విద్యార్థులకు టై, బెల్టుల వితరణ



డిచ్‌పల్లి: జిల్లా పంచాయతీరాజ్ డీఈ, డిచ్‌పల్లి ఖిల్లా జెడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థి బాబురావు ఇటీవల విద్యార్థులకు బెల్టులు, టైల కొనుగోలు కోసం రూ.20వేలు అందజేసినట్లు హెచ్ఎం సీతయ్య మంగళవారం తెలిపారు. దీంతో పిల్లలకు బెల్టులు, టైలు కొనుగోలు చేసి పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.

నోట్‌బుక్‌లు..



జక్రాన్‌పల్లి: మండలంలోని చింతలూర్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు మంగళవారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు కలిగోట్ మేనేజర్ పృథ్వీరాజ్ ఆర్థిక సహకారంతో నోట్‌బుక్‌లు, పెన్నులను సొసైటీ చైర్మన్ నాగుల శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా తెలంగాణ గ్రామీణ బ్యాంకు కలిగోట్ వారి ఆధ్వర్యంలో పాఠశాలలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహించారు. బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు జీరో ఖాతాను ఇప్పిస్తామని తెలిపారు. సర్పంచ్ పుప్పాల సుకన్య ప్రసాద్, ఉపసర్పంచ్ జలందర్, హెచ్ఎం లచ్చన్న పాల్గొన్నారు.

ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

ఖలీల్‌వాడి: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినాన్ని మంగళవారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నగర పార్టీ ఆధ్వర్యంలో మానసిక, శారీరక వికలాంగుల హాస్టల్ విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేశారు. బిస్కెట్లు, పండ్లు పంపిణీ చేశారు. జిల్లా టీడీపీ కార్యాలయంలో నిజామాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు దేగాం యదాగౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నిజామాబాద్‌అర్బన్: జిల్లా విద్యాశాఖ ఉద్యోగుల క్యాలెండర్‌ను మంగళవారం డీఈవో దుర్గాప్రసాద్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగులందరూ కలిసికట్టుగా పని చేయాలన్నారు. సంఘ అధ్యక్షుడు శంకర్, ప్రధాన కార్యదర్శి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షం

● నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి

● లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత



సమావేశంలో మాట్లాడుతున్న భూపతిరెడ్డి



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే

నిజామాబాద్ రూరల్/జక్రాన్‌పల్లి: కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన పనిచేస్తుందని రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి పేర్కొన్నారు. రూరల్ మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నియోజక వర్గంలోని లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక, సామాజిక న్యాయం వంద శాతం అమలయ్యే విధంగా చర్యలు చేపడుతుంద న్నారు. కిసాన్‌కేత్ జిల్లా అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి, నాయకులు శేఖర్‌గౌడ్ ఉన్నారు.

జక్రాన్‌పల్లి మండలం తొర్లికొండ వీడీసీ సభ్యులు రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డిని సన్మానించారు. తొర్లికొండ గ్రామానికి నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని కోరారు. నాయకులు శ్రీనివాస్‌గౌడ్, రవి,గంగారాం,వినోద్,వెంకన్న,మహిపాల్ ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

సిరికొండ: పందిమడుగు గ్రామానికి చెందిన బంజారా యువశక్తి సంఘం యువకులు మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. వారికి రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పార్టీ కండువాలు వేసి, కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. చందర్‌నాయక్ తదితరులున్నారు.

గిరిరాజ్ కళాశాలలో వర్క్‌షాప్



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని గిరిరాజ్ కళాశాలలో మంగళవారం కామర్స్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ కళాశాల, ఇంటర్‌షిప్ డెవలప్మెంట్ సెల్ సంయుక్తంగా వర్క్‌షాప్ నిర్వహించింది. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి వర్క్‌షాపులు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. పీఎం ముద్ర యోజన అనే అంశంపై అధ్యాపకులు విద్యార్థులకు వివరించారు. కామర్స్ విభాగాధిపతి సత్యవరప్రసాద్, కోఆర్డినేటర్ రంజిత, జ్యోతి, లింగన్న, సుమలత, రజిత, శ్రీనివాస్, భార్గవి, హిమబిందు, ప్రియాంక, మౌనిక పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



నిజామాబాద్ సిటీ: నగరంలోని న్యాల్‌కల్‌రోడ్డు అర్వపల్లి పురుషోత్తంగుప్తా ఆర్యవైశ్య కల్యాణ మండపంలో మంగళవారం నిజామాబాద్ వెండి, బంగారం వర్తకుల సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఈసందర్భంగా సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ అధ్యక్షుడిగా పాల్తె లక్ష్మీకాంత్, ప్రధాన కార్యదర్శిగా పసుల రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా రాందాస్ కదం, సీ దేవిదాస్, సంయుక్త కార్యదర్శులుగా నూనె గోవిందచారి, దొంతుల సురేష్ తదితరులు ఎన్నికయ్యారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

ఖలీల్ వాడి: నగరంలోని నెహ్రూ పార్క్ వద్ద కాంగ్రెస్ నాయకులు సంబురాలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడిగా షబ్బీర్‌అలీకి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో వారు టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. మాజీ కార్పొరేటర్ మాజీద్ ఖాన్, పార్టీ నాయకులు ఉన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

పెర్కిట్(ఆర్మూర్): ప్రతి ఒక్కరూ కల్తీ లేని పౌష్టికాహారం తీసుకోవాలని ఆరోగ్య చైతన్య వేదిక స్వచ్ఛంద సంస్థ ఆర్మూర్ డివిజన్ కన్వీనర్ జక్కుల మోహన్ అన్నారు. ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్ పీహెచ్‌సీలో మంగళవారం ఆరోగ్య చైతన్య వేదిక ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను వైద్యాధికారిణి మానస ఆవిష్కరించారు. వైద్యురాలు యాస్మిన్, సూపర్‌వైజర్ రవి, స్టాఫ్ నర్స్ కల్పన ఉన్నారు.

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	45	60
బెండకాయ	60	80	పచ్చిమిర్చి	40	70
బీరకాయ	60	80	దోసకాయ	20	40
దొండకాయ	45	60	ఆలుగడ్డ	15	30
బీర్నీసుకాయ	30	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	60	80	గోబిపువ్వు	20	40
వంకాయ	25	50	బీట్‌రూట్	25	50
పాలకూర	10	20	కరివేపాకు	60	80
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	30	50
పుదీనా	40	60	చిక్కుడుకాయ	30	50
క్యాప్సికం	50	80			

- సుభాష్‌నగర్

మాంసం ధరలు


చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	220	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	64,100	వెండి (కిలో)	75,500
22 క్యారెట్స్	59,107		

- నిజామాబాద్ బిజినెస్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	నా సామిరంగ -1.35, 4.35, 10.45 గుంటూరుకారం - 7.40
స్క్రీన్-2	గుంటూరుకారం (తెలుగు) - 10.25, 4.20, 10.30 సైంధవ్ (తెలుగు) - 1.30, 7.30
స్క్రీన్-3	హనుమాన్(తెలుగు) - 10.30, 1.30, 4.30, 7.35, 10.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	హనుమాన్-9.40, 1.00, 4.20, 7.40, 11.00
స్క్రీన్-2	హనుమాన్(హిందీ)-12.00, 6.40, 10.00, గుంటూరుకారం - 3.20
స్క్రీన్-3	గుంటూరుకారం-11.40, 6.20, 9.40 హనుమాన్(హిందీ)-3.00
స్క్రీన్-4	నా సామిరంగ (తెలుగు)-12.40, 6.50, 10.00, సైంధవ్ - 3.50
దేవి	హనుమాన్(తెలుగు)
నటరాజ్	నా సామిరంగ(తెలుగు)
లలితామహల్	గుంటూరు కారం(తెలుగు)
విజయ్	గుంటూరు కారం(తెలుగు)

రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

ఆర్మూర్‌టౌన్: రోడ్డు భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఆర్డీవో వినోద్‌కుమార్ అన్నారు. ఆర్మూర్ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో మంగళవారం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు-2024 బ్యానర్లు, గోడపోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. మద్యం సేవించి, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడుపొద్దన్నారు. ఆటోలు, ప్రైవేట్ వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దన్నారు. ఎంవీఐ వెంకటస్వామి, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది, ఎంవీఐ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలల ఆకస్మిక తనిఖీ



నవీపేట : మండలంలోని మోకన్‌పల్లి గ్రామంలోని కేజీబీవీ, నవీపేటలోని బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలను డీఈవో దుర్గా ప్రసాద్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు రిజిస్టర్లతోపాటు ఉపాధ్యాయుల వివరాలను తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థులకు బోధనపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. ఉత్తమ ఫలితాలను సాధించాలని సూచించారు.